RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 234 శనివారం జూన్ 21 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## చివరశ్వాస వరకు తెలంగాణే లక్ష్యం

**-మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప.**

**-ప్రొఫెసర్ జయశంకర్ జాతిపితగా రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.**

**-మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు.?**



మనప్రజాప్రతినిధి//మెదక్ : తొలి, మలి తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ అలుపెరుగని పోరాటం చేశారాని, చివరి శ్వాస వరకు తెలంగాణ లక్ష్యంగా పోరాడారని టేక్మాల్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ... తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర వెలకట్టలేనిదని, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలోనే తెలంగాణ సాధ్యమవుతుందని ఆయన గ్రహించారని ఆయన అన్నారు. జయశంకర్ భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయ సాధనలను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రగామిగా నిలిపించారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించేలా చేశారని ఆయన కొనియాడారు. ఆయన తెలంగాణ జాతిపితగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్ధయ్య, నారాయణఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విజయ్, చింతా రవి, సుబేదార్ సురేష్, నారాయణ, సాయిలు, శ్రీశైలం, రాజేందర్, దుర్గయ్య, మతిన్, వసీం, యాదగిరి,వసంత్ నాయక్, యాదయ్య, రమేష్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 21 :తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సృజన సాహితీ సమాఖ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జయశంకర్14వ వర్ధంతి కార్యక్రమాన్ని సత్తుపల్లి లోని సృజన కార్యాలయంలో శనివారం నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి విద్యార్థులతో కలసి సృజన నిర్వహకులు పుష్పాలతో నివాళి ఘటించారు.ఈ సందర్భంగా సృజన ప్రధాన,ప్రచార కార్యదర్శులు రామకృష్ణ, మధుసూదన రాజు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో జయశంకర్ సార్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషిచేసి ప్రజల హృదయాలలో తెలంగాణ జాతిపితగా సుస్థిర స్థానాన్ని పొందారని అన్నారు.కార్యక్రమంలో సృజన నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, పల్లం పిచ్చయ్య, విద్యార్థులు పాల్గొన్నారు



## విద్యా సామగ్రి పంపిణీ

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధిన్యూస్ 21:సత్తుపల్లి,,జూన్21,చిన్నారులకు విద్యను దూరం చేయకండి అలా చేస్తే దేశం భవిష్యతు అంధకారం లోకి వెళుతుందని ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణానికి చెందిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి దారా సర్వేశ్వరరావు అన్నారు.మండల పరిధిలోని చంద్రాయపాలెం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు కావలసిన నోట్ బుక్స్, పెన్సిల్స్, పెన్నులు, స్కేల్స్,క్రేయాన్స్, స్కెచ్ పెన్నులు,గమ్ బాటిల్స్, సార్పనర్స్, పౌచులు సర్వేశ్వరరావు కుమారుడు దారా సాయి చరణ్ ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు దారా రమాకుమారి మాట్లాడుతూ తమ కుమారుడు సాయి చరణ్ చేసే సాయం చిన్నది కావచ్చు కానీ ఎంతో విలువైన, వెల కట్టలేని విజ్ఞానం చిన్నారులు పొందటానికి దోహద పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో: ఉపాధ్యాయులు, టి.ఎన్.ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి.ఎస్.ఆర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## అద్భుతమైన ఆరోగ్య విజ్ఞానం యోగా






మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:–ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డిప్రపంచానికి భారతదేశ0 అందించిన అద్భుతాలలలో ఒకటి యోగా.. మానవ మానసిక, శారీరక, ప్రశాంతతకు,ఆరోగ్యానికి యోగా మూలధరమని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో యోగ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు విటల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు టీవీ, ఫోన్ వ్యసనాల నుంచి దూరంగా ఉండి చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలన్నారు. యోగ ద్వారా శారీరక, మానసిక బలాలు పెరిగి విద్యారంగంలో రాణించవచ్చన్నారు.జాతీయ యోగాసన కోచ్ తోట సంధ్య మాట్లాడుతూ యోగాభ్యాసం వల్ల ఉద్యోగాల్లో రిజర్వేషన్ల రూపంలో కూడా ప్రయోజనం పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘువర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, మహేందర్ రెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దుద్దెడ గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:సిద్దిపేట జిల్లా కొండపాక మండల్ దుద్దెడ గ్రామానికి చెందిన బాలయ్య, విజయ, రేణుక, నరసయ్య అనే లబ్ధిదారులకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద0కుల శ్రీనివాస్ గౌడ్, గోనె శ్రీనివాస్ గారితో కలిసి కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ సీఎం సాహినిది చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆస్పత్రి ఖర్చులకోసం ఇరువురు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సహకారంతో దుద్దెడ గ్రామ పంచాయతీకి చెందిన పోతుగంటి బాలయ్య 60 వేల రూ, పాశం విజయ 21 వేల రూ, దయ్యాల రేణుక 10 వేల రూ, గొడుగు నరసయ్య 5 వేల 500 రూపాయలు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. వీటికి సంబంధించిన చెక్కులను బాధితులకు శనివారం అందజేసినట్లు నూనె కుమార్ తెలిపారు. సీఎం సహాయ నిధి పథకం పేదలకు వరం లాంటిదని ఆయన అన్నారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎర్రబోయిన కనకయ్య, ఎండి మగ్గం, బసవరాజ్ నవీన్ చంద్, పిండి పవన్, గిరాయిపల్లి యాదగిరి, బొల్లారం ప్రశాంత్, పాశం రవీందర్, గుర్రాల రాజు, మెరుగు శివకుమార్, బాకీ నవీన్, శ్రీకాంత్ ముదిరాజ్, మోత్కు హరీష్ ముదిరాజ్, గాదగోని రాకేష్ గౌడ్, ఆరెళ్ళఅఖిల్ గౌడ్, నీరటి ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



**-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమార్ యాదవ్**

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:సిద్దిపేట ఎన్ సి సి సెక్టార్9 తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి(ఆర్మీ వింగ్) కరీంనగర్ లో భాగమైన సిద్దిపేట ఎన్ సి సి విభాగాలు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మహిళలు), ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జడ్ పి హెచ్ ఎస్ ఇందిరానగర్, ప్రభుత్వ న్యూ హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఎన్ సి సి యూనిట్లు బెటాలియన్ ఆదేశాల మేరకు జూన్ 21 శనివారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) ప్రాంగనంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ యోగ కార్యక్రమములో సిద్దిపేట ఎన్ సి సి సెక్టార్ నుండి అన్నీ సంస్థల నుండి సుమారు 250 ఎన్ సి సి క్యాడెట్లు పాల్గొన్నారు.బెటాలియన్ నుండి హవల్దార్లు పి వి రావు, ఆదినాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సునీత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. పి.అయోధ్య రెడ్డి , పరీక్షల నియంత్రణాధికారి దా.. గోపాల సుదర్శనం, కార్యక్రమ నిర్వాహకులు - ఎన్ సి సి కేర్ టేకర్ బి. కృష్ణయ్య, ఉదయశ్రీ, ఎస్. శ్రీనివాస్, బాలయ్య, సవంతి, ఎన్ సి సి క్యాడెట్లు పాల్గొన్నారు.








# యోగా దినోత్సవం



మనప్రజాప్రతినిధి //సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గం లో ఈరోజు శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో యోగా దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమాలు నర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రపంచానికే యోగాను పరిచయం చేసింది మన భారతదేశం అని అలాగే ప్రపంచనలుమూలల మన భారత సంస్కృతి విస్తరించడం అనేది భారతీయులుగా మనం గర్వ పడే విషయం అని తెలిపారు. విద్యార్థులు లు కూడా రోజు యోగ చేయడం వలన శరీరకంగానే, కాక మానసికంగా కూడా ఎదుగుతారని పిల్లలనుద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమానికి ముఖ్యతిథి రాజయ్య మరియు విశ్రాంత ఉపాధ్యాయులు బాలకిషన్ గారు పాల్గొన్నారు.

# ప్రపంచ యోగ దినోత్సవం





మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్ :ప్రపంచ యోగ డే సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగ డే సందర్భంగా మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన యోగ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యోగ అనేది మన ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒక అద్భుతమైన సాధనం. నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మార్చుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, టీచర్స్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



సదాశివపేట, జూన్ 21, ( ప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక ) :శనివారం నాడు సదాశివపేట మండలంలోని వెంకటపురం గ్రామంలో వెంకటచల దివ్య క్షేత్రంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు. మరియు భక్తులు ఏకాదశి పురస్కరించుకొని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తిశ్రద్ధలతో అర్చనలు చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చిలువరి వెంకటేశం, సెక్రటరీ తాటికొండ నాగనాథ్ ఆలయ అర్చకులు అఖిలేష్ పంతులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివకుమార్, శైలేందర్ రెడ్డి, మరియు పవన్, సుధాకర్, కొత్త రమేష్ లాలు బండ్ సత్యనారాయణ, గణేష్, సందీప్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానం



జూన్ 21 (ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ) :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీ తోపాజీ అనంత కిషన్ ఎన్నుకున్న సందర్భంగా మాస్టర్ మైండ్ టెక్నో ఈ స్కూల్ తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన కరస్పాండెంట్ నవనీత సంతోష్ ఉపాధ్యాయులు కలిసి ఎన్నుకోవడం జరిగింది

# అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి లక్ష్యం





మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర:ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని హాజరైన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 ఉచిత కుట్టు మిషన్లు మంజూరు అయిన సందర్భంగా నాగారంలోని ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాల దగ్గర నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్ గారితో పాటు పలువురు నాయకులతో కలసి లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంగా మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు,ఈ య్నొక్క పథకం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు,స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా నిరుద్యోగ మహిళలు దీని ద్వారా లబ్ధి పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,అధికారులు,మండల,మున్సిపల్,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కోల కృష్ణ యాదవ్ ,ముప్పా రామారావు ,మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,మేరుగు ముత్యాలు యాదవ్ ,యాష్కి శంకర్ గౌడ్ ,వేముల శ్రీనివాస్ రెడ్డి ,సాయిపేట్ శ్రీనివాస్,అనుబంధ సంఘాల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మైనార్టీ సోదరులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడు కుటుంబాని పరామర్శించిన కత్తి కార్తీక గౌడ్





మనప్రజాప్రతినిధి//అక్బర్పేట్ భూంపల్లి:అక్బర్పేట్ భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామంలో పల్లె అనిల్ కుమార్(30) ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, అశోక్ గౌడ్,కుమార్, కృపావరం, సతీష్ గౌడ్,పల్లె సుధాకర్, పోట్ల సాగర్, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం





మనప్రజాప్రతినిధి//దుబ్బాక:దుబ్బాక మున్సిపాలిటీ 10 వ వార్డ్ లచ్చపేట్ పరిధిలో మాలి సత్యం (52) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారిని వారి కుటుంబ సభ్యులనీ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ 10వ వార్డ్ కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య, ఆశ రవి, శ్రీశైలం,సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, పరుశురాములు, మహేందర్ గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులనీ పరామర్శించిన కత్తి కార్తీకగౌడ్





మనప్రజాప్రతినిధి//దుబ్బాక:దుబ్బాక మండలం ఆరేపల్లి గ్రామంలోజంగా నర్సవ్వ (55) అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి కుటుంబ సభ్యులనీ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శెట్టి కృష్ణంరాజు, తాజా మాజీ ఉపసర్పంచ్ బాలా గౌడ్,శెట్టి భూపతి,ప్రసాద్,సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, పరుశురాములు, మహేందర్ గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా :జిల్లా యంత్రాంగం సమన్వయంతో..డాక్టర్ సి ఉమా గౌరీ, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాక అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ( ఐ డి వై ) వేడుకలను నిర్వహించారు.డాక్టర్ సి ఉమా గౌరీ,మీడియాతో మాట్లాడుతూ... ఆరోగ్యం శ్రేయస్సు మరియు యోగా అభ్యాసాన్ని పెంపొందించడం , శారీరక, మానసిక శ్రేయస్సుకు యోగా ఒక మార్గం మరియు ఆరోగ్యకరమైన జీవితం కోసం జీవనశైలి మార్పు కోసం మన రోజువారీ జీవితంలో యోగాను అంతర్భాగంగా స్వీకరించాలని ఉద్యోగులను ప్రజలందరినీ కోరారు. ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారికి డాక్టర్ శోభ మరియు డాక్టర్ సత్యవతి జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ శ్రీదేవి , డాక్టర్ మల్లేశ్వరి , డాక్టర్ గీతా ప్రసాద్, డాక్టర్ చంద్ర కల డాక్టర్ వినోద్ శ్రీమతి మంజుల రాజేశ్వర్ రెడ్డి.జిల్లా ఆయుష్ కార్యక్రమ పరివీక్షకులు డా శ్రీవల్లి , ఆయుర్వేద సీనియర్ వైద్య అధికారి డా జంగయ్య ఆయుర్వేద వైద్య అధికారి డా శ్రీదేవి యోగ ఇన్స్ట్రక్టర్ జ్యోత్స్న కలెక్టరేట్ సిబ్బంది సంతోష్ వైద్య మరియు ఆరోగ్య శాఖలోని అన్ని ఏఎన్ఎంలు, మరియు ఆశాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ



-ఇందిరా మహిళా శక్తి భవనం గడువులోగా పూర్తి చేయాలి
-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా :ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో రూ. 5 కోట్ల నిధులతో ఎకరం స్థలంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణ పనులను ఈ ఏడాది నవంబర్ లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సభ్యులకు మీటింగులు, శిక్షణ వివిధ ప్రభుత్వ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు మ్యాథ్స్ పాఠ్యాంశాలు బోధించి.. ప్రశ్నలు వేసి.. సమాధానాలు రాబట్టారు. ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం కత్తి కార్తీక గౌడ్





దుబ్బాక మున్సిపాలిటీ 1 వ వార్డ్ మల్లాయపల్లి పరిధిలో :బెల్లె దేవయ్య (42) అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి కుటుంబ సభ్యులనీ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లేపల్లి ఉపసర్పంచ్ రాములు,సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, పరుశురాములు, మహేందర్ గౌడ్, కామోఝిజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాని పరామర్శ కత్తి కార్తిక గౌడ్







మనప్రజాప్రతినిధి//మీరుదొడ్డి:మీరుదొడ్డి మండలం అల్వాల్ గ్రామంలో వాణి (32) గర్భిణీ స్త్రీ తన ప్రసవ సమయంలో తీవ్ర ఇబ్బంది గురై మగ బిడ్డకు జన్మనిచ్చి మరణించడం జరిగింది.ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులనీ పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుణ్ణమ్మగారి ప్రసాద్,నానమ్ గణేష్, నేరేటి బాబు, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, పరుశురాములు, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# మేదినీపూర్‌లో "కనువిప్పు" చైతన్య కార్యక్రమం



-మద్యం సేవించి వాహనాలు నడపరాదు
-ఎస్సై శ్రీనివాస్

మనప్రజాప్రతినిధి//కొండపాక:మేదినీపూర్ గ్రామంలో శుక్రవారం కుకున్నూరుపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ''కనువిప్పు'' అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే సమయం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్యగా ఉంటుందని, మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని చెప్పారు. మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్‌బెల్ట్



తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలన్నారు.సైబర్ నేరాలపై కూడా చైతన్యం అవసరమని పేర్కొన్నారు.బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్లను నమ్మవద్దని, వ్యక్తిగత డీటెయిల్స్ ఎవరికీ చెప్పరాదని, ఏదైనా నేరం జరిగితే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు భద్రతకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రజల సహకారం అవసరమన్నారు.కళాబృందం ఆధ్వర్యంలో నాటకాలు, పాటల ద్వారా మూఢనమ్మకాలు, మత్తు పదార్థాల వినియోగం, రాష్ డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, ప్రజాప్రతినిధులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



## బచ్చన్నపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం..



మనప్రజాప్రతినిధి//చేర్యాల నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం శుక్రవారం రోజున జనగామ పట్టణ కేంద్రంలో ఓం సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బచ్చన్నపేట మండలంలో పార్టీ పటిష్టత కోసం జరిగిన కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జ్,కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,ఆధ్వర్యంలో. ముఖ్య అతిథులు జనగామ జిల్లా ఇన్చార్జ్ అబ్జార్వర్లు,బైకన్ లింగమ్ యాదవ్, నాయకత్వంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి,తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు

## ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



మనప్రజాప్రతినిధి/రాజన్న జిల్లా: రాజన్నసిరిసిల్లజిల్లాలోని ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం రోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగాసనాలు వేసి, యోగా ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటారు. విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలను అభ్యసించారు, ఉపాధ్యాయులు వాటి ప్రాముఖ్యతను వివరించారు యోగా వల్ల కలిగే శారీరక, మానసిక ప్రయోజనాల గురించి అవగాహన కల్పించరు యోగా అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైనది అని తెలిపారు.పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు, యోగా సాధనలో పాల్గొని, దాని ప్రాముఖ్యతను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు విద్యార్థులు పాల్గొన్నారు

## యోగ దినోత్సవం వేడుకలు



సదాశివపేట జూన్ 21 (ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ) :సంగారెడ్డి జిల్లా,సదాశివపేట మండలం, నాగులపల్లి గ్రామంలో, ప్రభుత్వ పాఠశాల లోఅంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు యోగాను నిత్య జీవితంలో అనుసరించేందుకు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయకృష్ణ ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పర్చు కోవచ్చున్నారు .ప్రతి ఒక్కరూ యోగాను అలవాటుగా చేసుకోవాలి అన్నారు.

## యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం



మనప్రజాప్రతినిధి//చేగుంట జూన్ 21 : –చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి 11వ ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేగుంటలోని శ్రీ శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగిన యోగ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ప్రతిరోజు, ప్రతి ఒక్కరు, కచ్చితంగా యోగాను అభ్యసించాలని, ఆయన కోరారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల మనిషిలోని 600 కండరాలు, 206 ఎముకలు, 72,000 నాడులతో పాటు, మానవ శరీరంలోని ప్రతి అవయవం ఉత్తేజం పొంది సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి వీలు ఉంటదని ఆయన అన్నారు. ప్రతి క్రీడకు కూడా మూలం యోగానే అని ఆయన అన్నారు. చిన్నప్పటి నుంచి యోగా చేయడం అలవాటు చేసుకునీ ఆచరిస్తే ఏ రోగాలు దరి చేరవని, అలాగే మనతోపాటు, మన ఇంట్లోని కుటుంబ సభ్యులందరితో యోగా చేసినట్టు చూడాలని, దాని ద్వారా సంపూర్ణ ఆరోగ్యమైన కుటుంబం, తయారవ్వడమే కాకుండా మంచి వాతావరణం ఏర్పడుతుందని ఆయన అన్నారు. అనంతరం మెదక్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్ణం గణేష్ రవికుమార్, మాట్లాడుతూ, యోగాకు ఆద్యుడు, పరమశివుడని, తరువాత మునులు, మహర్షులు, దీనినీ ఆచరించే వారిని ఐదువేల సంవత్సరాల పూర్వం పతంజలి మహర్షి యోగాను ప్రపంచానికి అందించారని దానిలో భాగంగానే అష్టాంగ యోగానీ రచించాడని, దానిని ఎనిమిది భాగాలుగా చేసి, యమ, నియమ, ఆసన, ప్రత్యహర,ప్రాణాయామ, ధారణ, ధ్యాన, సమాధి నియమాలను, ఆచరించి ఇప్పుడున్న,మనకు అందించారని, అలాగే ఇప్పుడున్న కాలుష్య ప్రపంచంలో ప్రతిదీ కలుషితమైందని పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం, ఇలా అన్నీ కలసితమైనవి కాబట్టి కచ్చితంగా ప్రతిరోజు యోగాతో పాటు ప్రాణాయామం, షట్క్రియలు, ముద్రలు, చేయాలని ఆయన కోరారు. వీటిని రోజు ఆచరించడం వల్ల ఇప్పుడు వస్తున్న రోగాలు అయినటువంటి బిపి, షుగర్, క్యాన్సర్,నడుమునొప్పి, మోకాళ్ళ నొప్పి, తలనొప్పి ,అజీర్తి,హస్తమా, లాంటి అనేక రోగాలకు యోగా దివ్య ఔషధమని ఆయన అన్నారు. మిగతా క్రీడల్లో కాకుండా యోగాకు పెద్దగా గ్రౌండ్ గాని, వస్తువులు గాని, అవసరం ఉండవని,మూడు గజాల అడ్డం, ఆరు గజాల పొడవు స్థలం ఉండి, గాలి, వెలుతురు, ఉన్న చోట సూర్యోదయం,వెలుగులో సాయంత్రం,సూర్యస్తమ సమయం,లో యోగ చేసుకోవడానికి చాలా అనువుగా ఉంటుందని, ఇప్పుడు యోగాను స్పోర్ట్స్ కోటాలో, చేర్చడం వల్ల ఉద్యోగ, ఉపాధి, ఉన్నత చదువులకు రెండు శాతం స్పోర్ట్స్ కోట కింద పనిచేస్తుందని ఆయన అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో,మెదక్ జిల్లా 27 సార్లు ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిందని,అలాగే ఇప్పుడున్న క్రీడాకారులు, ప్రతినిత్యం,చేగుంటలోని,శ్రీ కార్తవీర్యా,యోగాశ్రమంలో, ఉదయం,ఆరు గంటల నుంచి ఏడున్నర గంటల,వరకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, దీనిని యోగ సాధకులు అందరూ సద్వినియోగం చేసుకొని,మళ్లీ మెదక్ జిల్లాకు పూర్వవైభవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎస్సై శ్రీ చైతన్యకుమార్ రెడ్డి, మండల విద్యాధికారి నీరజ, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పీడీ శారద, మనోహర్, చాట్ల సంతోష్ ,పెంట గౌడ్,ప్రశాంత్, శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, వంజరి రమేష్ ,రాములు, శంకర్, వెంకటేష్,సుభాష్, కటిక రమేష్,శేఖర్,ఆర్,ఎస్,ఎస్ వెంకటేష్, శివ, శ్రీ కృష్ణవేణి,రిషి,జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలు,విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే పల్లాని పరామర్శించిన మాజీమంత్రి



మనప్రజాప్రతినిధి//చేర్యాల :ఎమ్మెల్యే పల్లా గారిని పరామర్శించిన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి, ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని శనివారం మాజీ మంత్రివర్యులు గుంతకల్ల జగదీష్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జగదీష్ రెడ్డితో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,చింతల వెంకటేశ్వర్ రెడ్డి,నంద్యాల దయాకర్ రెడ్డి ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు బహుకరణ




మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి: తేదీ 21 6 2025 శనివారం తిరుమలగిరి 1993–1994 బ్యాచ్ తరుపున తిరుమలగిరి హైస్కూల్ కి 1,00,000=00(ఒక లక్ష రూపాయలు ) విలువైన 40 సీలింగ్ ఫాన్స్, 20 ట్యూబ్ లైట్స్ మరియు స్పోర్ట్స్ మెటీరియల్ (వాలి బాల్స్, రింగ్ బాల్స్, నెట్స్ )సామాగ్రిని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దుంపల క్రిష్ణ రెడ్డి, పయ్యాముల వెంకన్న,. రవీంద్రనాథ్ ఠాగూర్, కొంపెల్లి బుచ్చిమల్లు, లోడ ఎల్లాగౌడ్, మేడబోయిన శ్రీశైలం, పసునూరి అరుణ, ఏనుగుల భారతమ్మ, ముప్పారపు ఉపేందర్, ఆకుల వెంకటేశ్వర్లు,కందుకూరి ఉప్పలయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన కల్పించిన పోలీసులు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం : జనగామ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలోని దూల్మిట్ట గ్రామం లోగల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించిన మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాంమత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు ఈ సందర్భంగా ఎస్ఐ షేక్ మహబూబ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కళాశాల పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కరుణాకర్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపు సీజ్



-ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :అంకిరెడ్డి పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డబ్బులను 3 టౌన్ పోలీసులు సీజ్ చేశారు. అదే గ్రామానికి చెందిన రాశుల మల్లయ్య వ.50 సం, కుసుంబ మోతయ్య వ.70 సం: అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ ఉంచారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ప్రభుత్వ అనుమతి లేకుండా దొంగతనంగా నంగునూరు వాగు నుంచి తీసుకువచ్చి నిల్వ ఉంచారని సమాచారం మేరకు అందాజ 50 టన్నుల ఇసుకను స్వాధీనం పరుచుకొని రెవిన్యూ అప్పగించి కేసు నమోదు చేసిన ఎస్ఐ మల్లేశం తెలిపారు.

# బెటాలియన్ దళాధిపతి



సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 21:ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక ,శారీరక ప్రశాంతత కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని గంగారం పోలీస్ బెటాలియన్ దళాధిపతి ె ప ద ె బ ా బ ు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని శనివారం బెటాలియన్ ఆవరణలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యోగాసనాలు , సూర్య నమస్కారాలు పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది, విశ్వశాంతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బెటాలియన్ దళాధిపతి పెదబాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.... శరీరము, మనసు, ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగా అని ఆయన వివరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ లో యోగా, ధ్యాన శిక్షకులుగా పనిచేస్తున్న పనిచేస్తున్న వెంకట్, వెంకటరెడ్డి మాట్లాడుతూ ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయి. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు. యోగా అంటే కష్టమైన ఆసనాలు కాదు. దానికి వయసుతో సంబంధం లేదు . మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు. అనంతరం యోగా శిక్షకులను కమాండెంట్ పెదబాబు, అదనపు కమాండెంట్, సహాయ కమాండెంట్ రంగారెడ్డి ఇతర అధికారులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో బెటాలియన్ పోలీస్ అధికారులు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం




మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండల కేంద్రంలోని పడమటి కేశవాపూర్ గ్రామంలో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యొక్క సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దాదాపు మూడు వందల ఇరవై ఆరు,మంది పైగా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల శ్రీనివాస్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, కి మరియు ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డికి, ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కారుక్రమాలు మా గ్రామానికి మరెన్నో జరపాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ వైద్య బృందంలో ఇరవై రెండు మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఆముదాల భూపాల్ రెడ్డి, గోపాల్ ,నూకల నర్సిరెడ్డి, గౌరవ సలహాదార దునుకు వేలాద్రి, మరియు గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ సాధన స్ఫూర్తి



-బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు వ్యాఖ్య

నేరేడుచర్ల//మన ప్రజాప్రతినిధి:. తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రధాత ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ అన్ని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు.

ఆచార్య జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ అవసరాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేసి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటిన మహా మనిషి అని, అడుక్కుని తింటానికైనా సిద్ధపడతాము కాని ఆంధ్ర వాళ్ళతో కలిసి ఉండలేమని ధైర్యంతో ఫజల్ కమీషన్ కు తెగేసి చెప్పిన దీశాలి జయశంకర్ సార్ అని ఆయన గుర్తు చేశారు. ఒక అనాథను చేరదీసి పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పించి మరొక అనాథతో వివాహం చేసిన ఆదర్శమూర్తి అని, నాన్ ముల్కీగో బ్యాక్ నినాదంతో హైదరాబాద్లో జరుగుతున్న మీటింగ్ కు బయలుదేరిన జయశంకర్ సార్ ఎక్కిన బస్సు ఫెయిల్ కావడంతో ఆరోజు ఆ ఉద్యమంలో పాల్గొలేకపోయారని అదే రోజు ఆయన మిత్రులు అనేకమంది ఆ కాల్పుల్లో చనిపోయారని నేను చనిపోలేక పోయానని ఆయన తరచు బాధపడుతుండే వాడని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ కల సాకారం కాకముందే 2011 జూన్ 21 ఆయన మనకు దూర మయ్యారని, ఆయన కలలు కన్న సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ ఏర్పాటు చేసుకోవడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు జయశంకర్ సార్ చిత్రపటానికి నేరేడుచర్ల మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు పూలమాల వేయగా, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, జిల్లా కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు చందమల్ల నవీన్, మచ్చ సందీప్, నల్లగొండ లింగయ్య చింతలచెరువు లక్ష్మయ్య పాల్గొన్నారు

# అంగడి వాడి సెంటర్లో యోగా దినోత్సవం



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం చేర్యాల మండల కేంద్రంలోని వేచరేణి గ్రామంలో అంగన్వాడి ఒకటవ, రెండవ, మూడవ,సెంటర్లలో అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, కార్యక్రమానికి హాజరైన సూపర్వైజ,ర్ స్కూల్ హెచ్ఎం, టీచర్లు,వివో, లు అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు, కౌమారదశ పిల్లలు, అందరు పాల్గొన్నారు ఈ సందర్భంగా సూపర్వైజర్ పావని మాట్లాడుతూ రెండున్నర సంవత్సరంల నుండి అంగన్వాడి సెంటర్ కు పిల్లలను పంపాలని ఆటపాటలతో విద్య ఉంటుందని మెరుగైన సేవలు పిల్లల అభివృద్ధి అంగన్వాడి లోనే ఉంటాయని పిల్లల గ్రోత్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో సలహాలు సంప్రదింపులు ఇస్తారని ప్రైవేట్ స్కూల్లకు దీటుగా అంగన్వాడి సెంటర్లు నడుస్తున్నాయని యోగ డే సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, టీచర్స్, తో సూపర్వైజర్ పావని, యోగా చేయించారు

# యోగా దినోత్సవం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం : జనగామ నియోజకవర్గం చేర్యాల మండల కేంద్రంలోని తాడూరు గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, చేర్యాల మండల బిజెపి అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు యువత కి , దేశ ప్రజలందరికీ హృదయపూర్వక, శుభాకాంక్షలు తెలిపారు.యోగ, ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన గొప్ప బహుమతి. ఆరోగ్యకరమైన జీవన విధానానికి మన మహర్షులు అభివృద్ధి చేసిన ఒక సంపూర్ణ, శాస్త్రీయ పద్ధతే యోగ ప్రక్రియ. కుల,మత, ప్రాంత, భాషలకు యోగా అతీతమైనది యోగ ,మానసిక శారీరక ఆరోగ్యాన్ని చేకూర్చుకంతో పాటు క్రమశిక్షణను, సంకల్పశక్తిని పెంచుతుంది. ఈ ఆధునిక కాలంలో ఎదురవుతున్న ఒత్తిడిని జయించడాని యోగ అత్యుత్తమ మార్గం. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచే యోగాను అలవాటు చేయాలి. యువతరం నిత్యం యోగా సాధన చేయాలిని చేర్యాల మండలంలోని తాడూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో యోగ కార్యక్రమం పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్రా మహేందర్ రెడ్డి ,గారు వడ్లకొండ వెంకటేశం ,పోలోజు రవి చారి ,పంగ సిద్దు లింగం ,బండి రామస్వామి రాజశేఖర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# 11 ప్రపంచ యోగా



మనప్రజాప్రతినిధి//తిరుపతి: 21-6-2025 శనివారం 11 ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో స్కూల్ పిల్లలు మరియు గ్రామస్థులతో కలిసి పాల్గొని యోగాసనాలు వేసి నా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అనంతరం హాజరైన వారిని ఉద్దేశించి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ యోగ విశిష్టత గురించి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఏ విధంగా ఈరోజు యోగాంధ్రాను ప్రతిష్టాత్మంగా తీసుకొని విశాఖపట్నంలో రాష్ట్రంలో విజయవంతం చేయడం జరిగింది ఈరోజు విశాఖలో 3,20,000 మంది తో యోగా చేయించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కు ఎంపీ కకావడం శుభపరిణామం హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు రాష్ట్రంలో కూడా రెండు కోట్లు పైచిలుకు యోగ



కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు ఇది సంపూర్ణ ఆరోగ్యాం ప్రజలకు యోగా ద్వారానే సాధ్యమని చంద్రబాబు నాయుడు గారు భావించి నెల రోజులు ముందు నుంచే ప్రజలను చైతన్యపరిచి ఈరోజు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రధానమంత్రి స్వయంగా పాల్గొనడం అనేది చంద్రబాబు నాయుడు గారి కృషికి నిదర్శనం అన్నారు నిరంతరం ప్రజలకు సుపరిపాలనందిస్తూ స్వచ్ఛాంధ్రని తయారు చేయాలని లక్ష్యముతో పనిచేసే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు అన్నారు ప్రజల ఆరోగ్యమే ముఖ్యం అని ఆలోచన చేస్తే నాయకుడు చంద్రబాబు నాయుడు గారు అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వైద్యం అందించడమే ఐఎంఏ లక్ష్యం

**-నాన్ అలోపతి డాక్టర్ల దగ్గర అర్హతల కలిగిన డాక్టర్లు పని చేస్తూ వృత్తి విలువలకు భంగం కలిగించకూడదు**

**-ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్**




మనప్రజాప్రతినిధి//దినపత్రిక,చేర్యాల,జనగామ:జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలో చేర్యాల ప్రాంత ప్రజలకు నాణ్యమైన సరళమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా చేర్యాల డాక్టర్స్ అసోసియేషన్ కృషి చేస్తుందని చేర్యాల డివిజన్ డాక్టర్స్ అసోసియేషన్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అన్నారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎంతో కాలం నుంచి పెండింగ్ లో ఉన్నటువంటి డాక్టర్స్ అసోసియేషన్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ కు అనుబంధంగా డాక్టర్స్ అసోసియేషన్ అనుబంధంగా ఏర్పడిందని తెలిపారు. ఈ అసోసియేషన్ వైద్య సేవలతో పాటు ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం ప్రజా సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలు ఏ రకంగా నైతే పనిచేస్తాయో ఈ అసోసియేషన్ కూడా ఆ విధంగా సేవలందిస్తుందని తెలిపారు. వృత్తి వైద్య పరంగా అర్హత కలిగిన డాక్టర్లకు ఎదురయ్యే ఇబ్బందుల పట్ల కూడా ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు ఇతర వారెవరైనా ప్రజలపై ఎలాంటి దుష్ప్రభావం చూపకుండా ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే వారి పరిధిలోనే వైద్యం చేయాలని సూచించారు. అలోపతి అర్హత కలిగిన ఎంబిబిఎస్ ఆపై డిగ్రీలు కలిగిన డాక్టర్లు వృత్తి విలువలను సమాజంలో డాక్టర్లకు ఉన్న గౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ సర్టిఫికెట్ అనేది ఏళ్ల తరబడి ఎంతో కష్టపడి చదితే వచ్చిన సర్టిఫికెట్ అని అన్నారు. అర్హత లేని వారి దగ్గర వచ్చి పని చేయకూడదని సూచించారు. అర్హత కలిగిన క్వాలిఫైడ్ డాక్టర్లు ఎవరి నీడలో ఆధారపడకుండా స్వయం ప్రతిపత్తితో నలుగురికి ఉపాధి చూపించే ప్రయత్నంలో సొంతగా ఎదగాలని సూచించారు. అలాగే ఎంబిబిఎస్ తో పాటు స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ చేసినటువంటి వైద్యులు అర్హత లేని ఆసుపత్రుల్లో కన్సల్టెంట్ గా వచ్చి పని చేస్తూ వృత్తి గౌరవానికి భంగం కల్పించకూడ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ చేర్యాల డివిజన్ ప్రధాన కార్యదర్శి తుంగ రఘునందన్ రాణా, ఉపాధ్యక్షులు ఏడెల్లి సంతోష్ కుమార్, డా. కే. బాలకిషన్, డా. సతీష్, డా. కాశెట్టి మంజుల, టీ. శ్వేతా పాల్గొన్నారు.

# ఖైరున్నిస బేగం ను పరామర్శించిన కత్తి కార్తిక గౌడ్



మనప్రజాప్రతినిధి//దుబ్బాక:దుబ్బాక మున్సిపాలిటీ 3 వ వార్డ్ చల్లాపూర్ పరిధిలో తాజా మాజీ మాజీ కో ఆప్షన్ మెంబర్ ఖైరున్నిస బేగం కి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమై ఆపరేషన్ జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 3 వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ దేవలక్ష్మి సంజీవరెడ్డి, కంకణాల దేవయ్య, పరశు రాములు, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పురస్కారం

గుంటూరు,చేబ్రోలు జూన్ 22 (మన ప్రజా ప్రతినిధి) : గుంటూరు, నగరంలోని రెవెన్యూ కల్యాణ మండపంలో రెవిన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ తేజ చేతులమీదుగా 2024, 2025 సంవత్సరానికి గాను కర్తవ్య నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డుల ప్రధానం శుక్రవారం జరిగింది. ప్రధానంగా జిల్లాలోనే చేబ్రోలు మండలం లోని నలుగురు ఉద్యోగులు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. బి శ్రీనివాసరావు డిప్యూటీ తాసిల్దార్ చేబ్రోలు, జి. ప్రియాంక జూనియర్ అసిస్టెంట్ చేబ్రోలు, శ్రీనివాసరావు వీఆర్వో చేబ్రోలు,చంద్రమౌళి వీఆర్ఏ పాత రెడ్డిపాలెం

# సైబర్ నేరస్తుడును అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు నాగర్ కర్నూల్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన నేరస్థుడు అయిన నూనవత్ అఖిల్, 23 సం. ని గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లాలో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఇదే కేసులో గతంలోను నలుగురు నేరస్థులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర



వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ . సి హెచ్ ఆర్ వి ఫణిందర్ ని, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి అభినందించారు.